# మీ థెరపిస్ట్ గురించి తెలుసుకోండి.

ప్రతి థెరపిస్ట్ మీ బిడ్డతో ఎలా పనిచేస్తారు?
ప్రతి థెరపిస్ట్‌లో ఎటువంటి అర్హతలను ఆశించవచ్చు?



# అప్లైడ్ బిహేవియర్ అనాలిసిస్ (ABA) థెరపిస్ట్

ప్రవర్తనలో మార్పునకు సహాయపడుతుంది

థెరపిస్ట్ పిల్లవాడి ప్రవర్తనను అంచనా వేసి తగిన విధంగా ప్రణాళిక రూపొందిస్తారు

- బోర్డు సర్టిఫైడ్ బిహేవియర్ అనలిస్ట్- (BCBA )
- బోర్డు సర్టిఫైడ్ అసిస్టెంట్ బిహేవియర్ అనలిస్ట్స్ -BCaBA
- బోర్డు సర్టిఫైడ్ బిహేవియర్ అనలిస్ట్ డాక్టరల్- BCB A -D

రెండింటికీ కనీసం పట్టభద్ర డిగ్రీ అవసరం.

**ప్రవర్తన మార్పుకు విధానాలు ఎలా ఉండవచ్చు:**

- సమస్యాత్మక ప్రవర్తనను తగ్గించడం
- సరైన ప్రవర్తనను నేర్పడం.అంటే, :
  - చదవడం & రాయడం
  - బాషా అభివృద్ధి
  - కమ్యూనికేషన్
  - విద్యా నైపుణ్యాలు
  - ఆటలలో నైపుణ్యాలు
  - రోజువారీ జీవన నైపుణ్యాలు (ADL )
  - ఏవిధంగా తినాలి
  - సామాజిక నైపుణ్యాలు
- సరైన ప్రవర్తనను కొనసాగించే శక్తిని పెంచడం.

**గమనిక** ABA సర్టిఫికేషన్ ఉన్న థెరపిస్ట్ ఆటిజం స్పెక్ట్రమ్ డిసార్డర్స్‌ను అంచనా వేయడానికి అర్హత కలిగినవారని అర్థం కాదు. సంభందిత అర్హతలు వేరుగా ఉంటాయి.

Nayi Disha

అభివృద్ధి మరియు మేధో వైకల్యాలపై సమగ్ర సమాచార వనరు

8448448996 www.nayi-disha.org
Copyright 2021



# ఆడియాలజిస్ట్

ఆడియాలజిస్ట్ వినికిడి సమస్యలు / సమతుల్యత సమస్యలు వంటి వినికిడి సంబంధ వ్యాధులను గుర్తించి చికిత్స చేయగలరు.

- ఆడియోలజీ లో బ్యాచిలర్స్/ డాక్టరేట్
- ఆడియాలజి & స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజీ (BASLP / MASLP) లో బ్యాచిలర్స్/ మాస్టర్స్ డిగ్రీ

## ఆడియాలజిస్ట్ విధులలో:

- చెవి నిర్మాణం (ఇయర్ అనాటమీ) శరీర ధర్మ శాస్త్రం & శబ్దశాస్త్రాల(ఫిజియాలజి & అకౌస్టిక్స్) ను అర్థం చేసుకోవడం.
- మీ బిడ్డ & మీరు సులభంగా మాట్లాడుకునేందుకు లిప్-రీడింగ్ మరియు సంకేత భాష సైన్ లాంగ్వేజ్ నేర్పడం.
- కోక్లియర్ ఇంప్లాంట్లను అమర్చడం.
- మీ బిడ్డ పరిస్థితికి తగిన వినికిడి యంత్రాన్ని (హియరింగ్ ఎయిడ్) రూపొందించి అమర్చడం.

Nayi Disha

అభివృద్ధి మరియు మేధో వైకల్యాలపై సమగ్ర సమాచార వనరు


© Copyright 2021



# ఆక్యుపేషనల్ థెరపిస్ట్ (OT )

మీ బిడ్డ రోజువారీ పనులకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడంలో, తిరిగి పొందడంలో లేదా మెరుగుపరచుకోవడంలో సహాయపడుతుంది.

- ఆక్యుపేషనల్ థెరపీలో బాచిలర్స్ /మాస్టర్స్ డిగ్రీ

## OT విధులు:

- చికిత్సా పరమైన వ్యాయామాలు
- ప్లే యాక్టివిటీలు.
- సహాయక సాంకేతిక పరికరాలు.
- పరిసరాల సవరణ.
- వీల్ చైర్ల వంటి ప్రత్యేక సహాయక పరికరాలు

## మెరుగుదల కనిపించే అంశాలు:

- గ్రాస్ (స్థూల) మోటార్ నైపుణ్యాలు, ఫైన్ (సూక్ష్మ) మోటార్ నైపుణ్యాలు.
- ఏకాగ్రత .
- శరీర కదలికలలో సమన్వయం.
- రచనా (రైటింగ్) నైపుణ్యాలు.
- దైనందిక కార్యక్రమాలలో స్వతంత్ర సమర్థత.
- ఇంద్రియ అవగాహన (సెన్సారీ అవేర్నెస్) .
- నొప్పుల నుండి ఉపశమనం.

Nayi Disha

అభివృద్ధి మరియు మేధో వైకల్యాలపై సమగ్ర సమాచార వనరు


© Copyright 2021



# బిహేవియర్ థెరపిస్ట్

బిహేవియర్ థెరపిస్ట్ మీ బిడ్డ ప్రత్యేక ప్రవర్తనకు గల కారణాలను విశ్లేషించి అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తారు.

వారు శిక్షణ పొందిన వాటిలో :

- **కాగ్నిటివ్ బిహేవియర్ థెరపీ (CBT)**

  ప్రత్యేక ప్రవర్తనలకు గల ఆలోచనలు మరియు భావాలపై దృష్టి పెడుతుంది

- **అప్లైడ్ బిహేవియర్ అనాలిసిస్ (ABA)**

  బిడ్డ వివిధ ప్రేరణలకు ఎలా స్పందిస్తున్నాడో పరిగణలోకి తీసుకుని, అనుచిత ప్రవర్తనను సరిదిద్దడానికి వ్యూహాన్ని రూపొందించడంలో సహాయపడుతుంది.

- సైకాలజీ లో మాస్టర్స్ / డాక్టరేట్
- సైకాలజీ లో ఎంఫిల్ మరియు క్లినికల్ సైకాలజీ లో ప్రొఫెషనల్ డిప్లొమా
- RCI (రీహాబిలిటేషన్ కౌన్సిల్ అఫ్ ఇండియా) సర్టిఫికేషన్

Nayi Disha

అభివృద్ధి మరియు మేధో వైకల్యాలపై సమగ్ర సమాచార వనరు


© Copyright 2021



# కౌన్సిలర్

మీ బిడ్డ (లేదా మీరు) ఏ విషయంపైనైనా ఆలోచనలను, భావాలను సానుకూలంగా మరియు ఉపయోగకరంగా పంచుకోవడానికి ఇది సహాయపడుతుంది.

- కౌన్సిలింగ్ సైకాలజీ లో మాస్టర్స్ డిగ్రీ

## కౌన్సిలర్ విధులు:

- పక్షపాతం లేదా విమర్శ లేని సహాయం.
- పూర్తిగా గోప్యతను పాటించడం.
- సమస్యను వివరించడంలో సహాయం.
- పరిస్థితిని అంగీకరించడం, పరిష్కరించడం లో సహాయం.

Nayi Disha

అభివృద్ధి మరియు మేధో వైకల్యాలపై సమగ్ర సమాచార వనరు

8448448996 www.nayi-disha.org © Copyright 2021

# చర్మవ్యాధి నిపుణుడు



## చర్మం, తల చర్మం(స్కాల్ప్), జుట్టు, మరియు గోళ్లు సంభందిత సమస్యల నిపుణుడు

- చర్మ సమస్యలు, లైంగిక సంబంధిత వ్యాధులు, కుష్టు వ్యాధులలో ఎం.డి

- చర్మం పీకేసుకోవడం(పిక్కింగ్) లేదా గోకడం వల్ల కలిగే చర్మ సమస్యలకు వారు మీ బిడ్డకు సహాయం చేయగలరు.

- మీ బిడ్డకు అధిక సున్నితత్వం(హైపర్ సెన్సిటివ్) , తక్కువ సున్నితత్వం (హైపో సెన్సిటివ్లే) లేదా ఎప్పుడూ కొత్త, వైవిధ్యమైన అనుభూతులు (సెన్సేషన్ సీకింగ్) కావాలనే స్వభావం ఉన్నా, దానికి తగినట్లుగా చికిత్స ప్రణాళికను తయారుచేస్తారు.

Nayi Disha

అభివృద్ధి మరియు మేధో వైకల్యాలపై సమగ్ర సమాచార వనరు



© Copyright 2021



# డెవలప్మెంటల్ పీడియాట్రిషన్

అభివృద్ధి ఆలస్యం లేదా ఇతర వైకల్యాల సమస్యలలో నిపుణుడు

- పిడియాట్రిక్స్ లో MD/DNB పూర్తి చేసి, డెవెలప్మెంటల్ పిడియాట్రిక్స్ లో సూపర్ స్పెషాలిటీ ఫెలోషిప్ కలిగి ఉండాలి.

**వారి విధులు:**

- అభివృద్ధి ఆలస్యాలను అంచనా వేస్తారు.
- మీ బిడ్డ వయసుకు తగిన అభివృద్ధి మైలురాళ్లను పరిశీలిస్తారు.
- మీ బిడ్డ అభివృద్ధి వయసుకు తగిన విధంగా ఉండేలా మీకు మార్గనిర్దేశం చేస్తారు.

**గమనిక** మీ బిడ్డ అభివృద్ధిని పరిశీలించడానికి డెవెలప్మెంటల్ పిడియాట్రిషన్ అందుబాటులో లేకపోతే మీ సాధారణ శిశు వైద్యుడిని తర్వాతి దశ గురించి అడగండి.

Nayi Disha

అభివృద్ధి మరియు మేధో వైకల్యాలపై సమగ్ర సమాచార వనరు

8448448996 www.nayi-disha.org

© Copyright 2021

# సైకియాట్రిస్ట్

మానసిక మరియు భావోద్వేగ సమస్యలలో నిపుణుడు.



MD (సైకియాట్రీ ) లేదా DNB (సైకియాట్రీ)
- అదనంగా చైల్డ్ & అడల్సెంట్ సైకియాట్రీలో పోస్ట్‌డాక్టరల్ ఫెలోషిప్ (PDF)

- సైకలాజికల్ మెడిసిన్ (DPM ) లో డిప్లొమా

**ప్రత్యేక అవసరాలున్న పిల్లలలో కింద ఇచ్చిన సంకేతాలను చూడవచ్చు.**

- ఆందోళన సమస్యలు
- అబ్సెసివ్-కంపల్సివ్ డిజార్డర్ (OCD)
- ఆహార సమస్యలు (ఈటింగ్ డిసార్డర్స్)
- దూకుడు ప్రవర్తనలు

## నిపుణుల సూచనలు

- ప్రవర్తనా చికిత్సలు
- ఔషధాలు
- వ్యక్తిగత మరియు కుటుంబ థెరపీ సమావేశాలు

**మానసిక వైకల్యాలకు సంబంధించిన డిసెబిలిటీ సర్టిఫికేట్ పొందడానికి వీరి సిఫార్సు తప్పనిసరి.**


© Copyright 2021

# ఫిజియోథెరపిస్ట్



- ఫిజియోథెరపీ లో బాచిలర్స్ లేదా మాస్టర్స్ డిగ్రీ

- శారీరక మరియు మోటార్ అభివృద్ధికి ఫిజియోథెరపిస్ట్ సహాయం చేస్తారు .

**వారు సహాయం చేయగలిగే అంశాలలో:**

- సరైన శరీర భంగిమ నిర్వహణ.
- వీల్ చైర్ వంటి ప్రత్యేక సహాయక పరికరాలు.
- వ్యాయామాల ద్వారా చికిత్సను అందించడం.
- పిల్లల్లో కదలికల నైపుణ్యాలను పెంచేందుకు తల్లిదండ్రులకు సలహాలు.

**శరీర కదలికలను బలోపేతం చేయాడం లేదా మరింత మెరుగుపరచేందుకు వారు అవలంభించే విధానాలు:**

- మసాజులు
- బృందంగా ఏర్పడి చేసే వ్యాయామాలు

**ఫీజియోథెరపీ అనేది ఔషధాలు,శస్త్రచికిత్స లేని విధానం**



© Copyright 2021

# డిస్లెక్సియా థెరపిస్ట్



- ప్రత్యేక అవసరాల విద్య / డిస్లెక్సియాలో సర్టిఫికేషన్ కలిగిన టీచర్లు / సైకాలజిస్టులు, ఉదాహరణకు 'సర్టిఫైడ్ డిస్లెక్సియా థెరపిస్ట్ ట్రైనింగ్ ప్రోగ్రాం'

**విధులు:**

- మీ బిడ్డ చదవడం/రాయడం లో ఉన్న సవాళ్ళను పరిశీలించి అంచనా వేస్తారు.
- నైపుణ్యాలను మెరుగుపరిచే సహాయక ప్రణాళికను రూపొందిస్తారు.
- సహాయక బోధనా పద్ధతులు లేదా బహుళ-ఇంద్రియ అభ్యాస (మల్టీ-సెన్సరీ లెర్నింగ్) పద్ధతులను సూచించడం.
- ఏకాగ్రత, క్రమబద్ధత మరియు జ్ఞాపకశక్తిని మెరుగుపర్చే మార్గాలను సూచించడం .

Nayi Disha

అభివృద్ధి మరియు మేధో వైకల్యాలపై సమగ్ర సమాచార వనరు


© Copyright 2021

# ఆర్థిక సలహాదారు



ఆర్థిక సలహాదారు వ్యక్తిగత అవసరాలకు తగిన ఆర్థిక ప్రణాళికలు రూపొందించడంలో సహాయం చేస్తారు :

- మీ బిడ్డకు జీవితకాల శ్రేయస్సు కోసం మీ ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని విశ్లేషించడం.
- విల్లు రూపొందించడం.
- మీ బిడ్డ కోసం ట్రస్ట్ ఫండ్ ప్రారంభించడం.
- మీ బిడ్డ యొక్క డిసేబిలిటీకి తగిన లైఫ్ / హెల్త్ ఇన్సూరెన్స్ ఎంచుకోవడం.

- SEBI ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైసర్ రిజిస్ట్రేషన్
- ఫైనాన్షియల్ ప్లానింగ్ పై సర్టిఫికేట్ కోర్సు (సర్టిఫైడ్ ఫైనాన్షియల్ ప్లానర్)
- ఎస్టేట్ ప్లానింగ్ పై సర్టిఫికేట్ కోర్సు*

గమనిక: ఆర్థిక సలహాదారు, అనుభవం ఉంటే, ఎస్టేట్ ప్లానర్‌గా కూడా వ్యవహరించవచ్చు*.

Nayi Disha

అభివృద్ధి మరియు మేధో వైకల్యాలపై సమగ్ర సమాచార వనరు


© Copyright 2021



# న్యూరాలజిస్ట్

పిడియాట్రిక్ న్యూరాలజిస్ట్ మీ బిడ్డ మెదడు మరియు వెన్నెముక సంబంధిత సమస్యలలో నిపుణుడు

**వారు నిర్ధారణ చేసే మరియు నిర్వహించే అంశాలు:**

- ఇంద్రియ (సెన్సరీ) సవాళ్లు
- ప్రవర్తనలో ఇబ్బందులు
- శరీర కదలికలలోసవాళ్లు
- మాట్లాడంలో జాప్యాలు
- కండరాల స్థాయి లోపాలు
- తలకు గాయాలు
- స్థూల(గ్రాస్) & సూక్ష్మ(ఫైన్) మోటార్ జాప్యాలు
- మూర్ఛలు

- MBBS, MD (పిడియాట్రిక్స్), DM న్యూరాలజి
- ఫెలోషిప్ పిడియాట్రిక్ న్యూరాలజి లో MBBS, DCH, DNB

**గమనిక:** మీకు పిడియాట్రిక్ న్యూరాలజిస్ట్ అందుబాటులో లేకపోతే తదుపరి చర్యగా పెద్దవారికి చికిత్స చేసే న్యూరాలజిస్ట్‌ను సంప్రదించండి.

Nayi Disha

అభివృద్ధి మరియు మేధో వైకల్యాలపై సమగ్ర సమాచార వనరు


© Copyright 2021



# గైనకాలజిస్ట్

## స్త్రీల పునరుత్పత్తి వ్యవస్థ సమస్యల నిపుణుడు

- MD గైనకాలజీ
- రీప్రొడక్టివ్ ఎండోక్రైనాలజీ & ఇన్‌ఫర్టిలిటీలో ప్రత్యేకత

**వారు మీ సమస్యలకు సంబంధించిన ఈ విషయాలను పరిష్కరిస్తారు :**

- పునరుత్పత్తి & గర్భనిరోధక పద్ధతులు
- ప్రీ మెన్స్ట్రువల్ సిండ్రోమ్ (PMS ) & ఋతుసమస్యలు
- ఇన్ ఫెర్టిలిటీ

Nayi Disha

అభివృద్ధి మరియు మేధో వైకల్యాలపై సమగ్ర సమాచార వనరు

8448448996 www.nayi-disha.org © Copyright 2021



# న్యూట్రిషనిస్ట్ / డైటీషియన్

ఆహారం మరియు పోషణ సంబంధిత సమస్యలను పరిష్కరిస్తారు.

- సరైన పోషణ అనేది ప్రత్యేక అవసరాలున్న పిల్లల కోసం పెద్ద మార్పును తేగలదు.
- ఇది వారి అభ్యాస సామర్థ్యాన్ని మరియు భావోద్వేగ నిర్వహణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

- న్యూట్రిషియన్ లేదా డయటెటిక్స్‌లో బ్యాచిలర్స్
- న్యూట్రిషియన్ లేదా డయటెటిక్స్‌లో మాస్టర్స్

## న్యూట్రిషనిస్ట్ / డైటీషియన్ విధులు:

- మీ బిడ్డ యొక్క పోషణా ఆరోగ్యాన్ని అంచనా వేయడం.
- పోషకాలు పెంచే విధంగా ప్రణాళికలు రూపొందించడం.
- మీ బిడ్డ సరిగా ఆహారం తీసుకునే విధంగా ప్రోత్సాహక మార్గాలను అందించడం.
- సప్లిమెంట్లు సూచించడం / ఆహార పరిమితులు నిర్ణయించడం

Nayi Disha

అభివృద్ధి మరియు మేధో వైకల్యాలపై సమగ్ర సమాచార వనరు

8448448996 www.nayi-disha.org © Copyright 2021



# పిడియాట్రిక్ ఎండోక్రినాలజిస్ట్

హార్మోన్ల సమస్యలను గుర్తించడం మరియు నిర్వహించడం. వాటిలో:

- యుక్తవయస్సు ముందుగా/ ఆలస్యంగా రావడం.
- థైరాయిడ్ లేదా పిట్యూటరీ గ్రంధి సరిగా పనిచేయకపోవడం.
- అండాశయం మరియు వృషణాలు సరిగా పనిచేయకపోవడం.
- డయాబెటీస్
- లైంగిక లేదా ఇతర అభివృద్ధి సమస్యలు

**మీ బిడ్డ రోజువారీ జీవితానికి ఎక్కువ అంతరాయం కలగకుండా ఈ సమస్యలను పరిష్కరించుకునేలా వైద్యులు మీకు మార్గనిర్దేశం చేస్తారు.**

- MBBS , MD పిడియాట్రిక్ & అడోల్ సెంట్ ఎండోక్రైనాలజీ లో పిడియాట్రిక్ ఫెలోషిప్

Nayi Disha

అభివృద్ధి మరియు మేధో వైకల్యాలపై సమగ్ర సమాచార వనరు


© Copyright 2021



# హోమియోపతి వైద్యుడు

**హోమియోపతి అనేది అల్లోపతికి ప్రత్యామ్నాయ వైద్య విధానం**

- హోమియోపతి మందులు ఆర్నికా అనే ఔషధ మొక్క, పాము విషం వంటి సహజ పదార్థాల నుండి తయారవుతాయి.
- మందులు ఈ రూపాలలో వస్తాయి.
  - పంచదార గుళికలు
  - ఆయింట్మెంట్లు
  - ద్రవాలు
  - టాబ్లెట్లు
  - లోషన్లు



- హోమియోపతిక్ మెడిసిన్ & సర్జరీ (BHMS) లో బాచిలర్స్ డిగ్రీ

**గమనిక:** హోమియోపతి నిజంగా ఎంతవరకు ప్రభావవంతమో అనే విషయంలో ఇంకా చర్చ కొనసాగుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) హోమియోపతిని పూర్తిస్థాయి చికిత్సగా పరిగణించవద్దని హెచ్చరించింది. కాబట్టి, మీ బిడ్డకు హోమియోపతి ఇవ్వాలా వద్దా అన్నది పూర్తిగా మీ నిర్ణయం.

Nayi Disha

అభివృద్ధి మరియు మేధో వైకల్యాలపై సమగ్ర సమాచార వనరు


© Copyright 2021

# పిల్లల కంటి వైద్యుడు



పిల్లల కంటి వైద్యుడు ప్రత్యేకంగా ఈ కింది రంగాలలో నిపుణులుగా ఉంటారు.

- కంటి వ్యాధులు
- దృష్టి వికాసం
- దృష్టి సంరక్షణ
- తల తిప్పడం
- కళ్ళు తిప్పుకోవడం / స్క్వింట్స్

- ఆప్తమాలజి లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ (DNB / MS / MD)
- పిడియాట్రిక్ ఆప్తమాలజి ఫెలోషిప్ (FNB)

**సమస్యల కారణాలను పరిశీలించడం, మరియు అవసరమైతే సరైన నిర్వహణ / చికిత్స సూచించడం చేయగలరు.**

Nayi Disha

అభివృద్ధి మరియు మేధో వైకల్యాలపై సమగ్ర సమాచార వనరు


© Copyright 2021



# శిశు వైద్యుడు

- పిడియాట్రిక్స్ లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ (DNB /MD)

- శిశు వైద్యుడు 0-18 సంవత్సరాల వయస్సు వరకు ఉన్న పిల్లల కోసం వైద్య నిపుణుడు.
- పిల్లల వైద్య సమస్యల విషయంలో శిశు వైద్యులు (సాధారణ వైద్యులతో కలిసి) మొదటిగా వీరిని సంప్రదించాలి.
- మేధో & అభివృద్ధి వైకల్యాలను నిర్ధారించ గలరు.

Nayi Disha

అభివృద్ధి మరియు మేధో వైకల్యాలపై సమగ్ర సమాచార వనరు


© Copyright 2021



# రెమెడీయల్ ఎడ్యుకేటర్

రెమిడీయల్ ఎడ్యుకేటర్ పిల్లవాడికి ప్రత్యేకమైన మరియు అనుకూలమైన బోధనా పద్ధతుల ద్వారా ఈ క్రింది రంగాలలో సహాయం చేస్తారు:

- గణితం
- చదవడం
- స్పెల్లింగ్
- రాయడం
- మాట్లాడడం
- జ్ఞాపకశక్తి

అభ్యాస వైకల్యాలు, ఇతర ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు వీరు సహాయాన్నందిస్తారు.

- రెమీడియల్ ఎడ్యుకేషన్‌లో సర్టిఫికేట్ కోర్సులు

గమనిక: నయీ దిశా సర్వీస్ డైరెక్టరీలో రీమీడియల్ ఎడ్యుకేటర్లను జాబితా చేయడానికి కనీస అర్హతగా 1–3 నెలల రెమీడియల్ ఎడ్యుకేషన్ కోర్సు పూర్తి చేయాలి.

Nayi Disha

అభివృద్ధి మరియు మేధో వైకల్యాలపై సమగ్ర సమాచార వనరు

8448448996 www.nayi-disha.org

© Copyright 2021



# సైకాలజిస్ట్

**సైకాలజిస్ట్ అనే ఆరోగ్య నిపుణులు చేయగలిగే విధులలో:**

- అభ్యాస & ప్రవర్తనా సవాళ్ళను నిర్ధారణ చేయడం
- కౌన్సెలింగ్ అందించడం
- బిహేవియర్ మేనేజ్‌మెంట్ రూపకల్పన

**డెవెలప్మెంటల్ సైకాలజిస్ట్ నిర్వహించగలిగే విధులు :**

- పిల్లల్లో అభివృద్ధి జాప్యాలను అంచనా వేయడం
- వైకల్యాను నిర్ధారరించాడనికి ప్రామాణిక పరీక్షలను ఉపయోగించడం

**వీరు అందించే థెరపీలలో:**

- ఆనిమల్ థెరపీ.
- రిలాక్సేషన్ థెరపీ .
- కాగ్నిటివ్ బిహేవియర్ థెరపీ (CBT).
- ఆర్ట్ థెరపీ.

**మేధో వైకల్యాలు సంబంధించిన ధ్రువీకరణ పత్రాన్ని పొందటానికి వీరి సిఫారసు తప్పనిసరిగా పొందాలి.**

- సైకాలజీ లో ఎం.ఫిల్ & డాక్టరేట్

ప్రత్యేకతలు:
-డెవెలప్మెంటల్ సైకాలజీ
-స్కూల్ సైకాలజీ
-ఎడ్యుకేషనల్ సైకాలజీ

Nayi Disha

అభివృద్ధి మరియు మేధో వైకల్యాలపై సమగ్ర సమాచార వనరు

8448448996 www.nayi-disha.org
© Copyright 2021

# రీక్రియేషనల్ థెరపిస్ట్



- ఫైన్ ఆర్ట్స్ , సైకాలజీ లేదా సోషల్ వర్క్ లో బాచిలర్స్/ మాస్టర్స్
- క్లినికల్ మ్యూజిక్ థెరపీ లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా
- ఆర్ట్ థెరపీ లో డిప్లొమా సర్టిఫికేషన్ కోర్సెస్
- ఆర్ట్ థెరపీ, క్రాష్ కోర్సులు నిర్వహించే ప్రతిష్టాత్మక సంస్థల సర్టిఫికేషన్లు

**రీక్రియేషనల్ థెరపిస్ట్ లు వినోద పద్ధతుల ద్వారా చిత్సను అందిస్తారు. వీటిలో:**

- సంగీతం
- నృత్యం
- నాటికలు
- క్రీడలు

**వీటివలన పొందే ప్రయోజనాలు:**

- ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.
- రోజువారీ కార్యకలాపాలలో స్వతంత్రత పెంపొందుతుంది.
- సామాజిక సమన్వయ నైపుణ్యాలు మెరుగుపడతాయి.

**దీని ప్రధాన ఉద్దేశ్యం పిల్లల ఆసక్తులపై దృష్టి సారించడం. అత్యంత వ్యక్తిగతీకరించిన చికిత్స కావడం వలన మరింత అర్థవంతంగా ఉంటుంది.**



© Copyright 2021



# షాడో టీచర్

- షాడో టీచర్ మీ పిల్లవాడికి తరగతిలో తోడుగా ఉంటారు మరియు పూర్తిగా పిల్లవాడి మీద ధ్యాస పెట్టి పనిచేస్తారు.
- వారు మీ పిల్లవాడి ప్రత్యేకతలు మరియు వారి వైకల్యాలను దృష్టిలో పెట్టుకొని అన్ని విద్యా భావనలను పిల్లలకు అర్థమయ్యే విధంగా మరియు సరైన పద్ధతిలో వివరిస్తారు.

- అధికారికంగా ఇంటర్మీడియట్ అర్హత పొందిన వారిని కూడా పరిగణలోకి తీసుకోబడతారు.

గమనిక: ఏదైనా బోధన లేదా లెర్నింగ్ డిప్లొమా అదనపు ప్రయోజనం ఇస్తుంది

Nayi Disha

అభివృద్ధి మరియు మేధో వైకల్యాలపై సమగ్ర సమాచార వనరు

8448448996 www.nayi-disha.org © Copyright 2021



# సామాజిక కార్యకర్త

కుటుంబాలు, ప్రభుత్వ సంస్థలు మరియు సహాయ సేవలు అందించే ఎన్.జి.ఓల మధ్య మధ్యవర్తిగా పనిచేయడం

- సోషల్ వర్క్ లో బాచిలర్స్ / మాస్టర్ (BSW / M.A / MSW)

**విధులు:**

- నిపుణుల సహాయం మరియు ప్రభుత్వ సేవల గురించి మీకు కౌన్సెలింగ్ చేయడం.
- మీ హక్కుల గురించి మీకు సమాచారం ఇవ్వడం.
- మీ పిల్లవాడికి వొకేషనల్ రీహాబిలిటేషన్ అంటే శిక్షణ మరియు ఉద్యోగ అవకాశాలను కనుగొనడంలో సహాయం చేయడం.

**ప్రభుత్వ లేదా ఎన్‌జి ఓ కార్యాచరణల నిర్వహణ, నిర్వహణా విధానం మరియు పాలసీ-ప్రణాళికలో పాల్గొనవచ్చు.**

Nayi Disha

అభివృద్ధి మరియు మేధో వైకల్యాలపై సమగ్ర సమాచార వనరు


© Copyright 2021

# ప్రత్యేక అవసరాల పిల్లల ఆటల కోచ్




మీ పిల్లలను వివిధ రకాల శారీరక మరియు బహిరంగ కార్యకలాపాలలో శిక్షణ అందిస్తారు.

మీ పిల్లల బలాలు మరియు పరిమితులను బట్టి వారు కార్యకలాపాలను రూపొందిస్తారు.

**వారు ఇంకా ఈ విధాలుగా కూడా పనిచేయవచ్చు:**

- శారీరక బలాన్ని,శరీర సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి శిక్షణ ఇస్తారు.
- క్రీడా పోషకాహార నిపుణులు
- ఫిజియోథెరపిస్ట్ (శారీరక చికిత్స నిపుణులు)
- క్రీడా మసాజ్ నిపుణులు

- స్పోర్ట్స్ కోచింగ్ లో డిప్లొమా
- ప్రత్యేక అవసరాల క్రీడల కోచింగ్ సర్టిఫికేషన్స్
- అడాప్టెడ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ లో డిప్లొమా
- ఆర్.కే.ఎమ్.వీ.యూ ఏ.పి.ఇ సర్టిఫికేషన్

గమనిక: భారతదేశంలో ఈ శిక్షణను అంధుల క్రికెట్ సంఘం (CABI) సహకారంతో ఇస్తారు.



© Copyright 2021



# స్పీచ్ థెరపిస్ట్

**మాట, భాష, మింగడం సమస్యలకు కారణాలను పరిశీలించి థెరపీ చేసే నిపుణులు:**

- పక్షవాతం లేదా మెదడు గాయాలు
- వినికిడి లోపం.
- అభివృద్ధి ఆలస్యం.
- నోటిలో లోపాలు (ఉదా: గ్రహణం మొర్రి). సెరిబ్రల్ పాల్సీ
- భావోద్వేగ నియంత్రణ లోపం.
- దవడ, చిగుళ్లు, నాలుక, ముఖ కండరాల కోసం
- ఒరో-మోటర్ వ్యాయామాలు

ఆడియాలజీ & స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజీలో బ్యాచిలర్స్ / మాస్టర్స్ (BASLP / MASLP)

**విధులు:**

- పిల్లవాడిని స్పష్టంగా మాట్లాడే విధంగా సహాయం చేస్తారు.
- మీ పిల్లల మాట నైపుణ్యం మరియు సామాజిక పరస్పర చర్యలను అభివృద్ధి చేయడంలో సహాయపడతారు.
- స్పష్టమైన మాట కోసం ముఖ కండరాలను బలపరిచే వ్యాయామాలు, ఆహారం తీసుకునే నైపుణ్యాలను మెరుగుపరచే వ్యాయామాలను సూచిస్తారు.
- సైన్ లాంగ్వేజ్ దృశ్యాలు లేదా ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ పద్ధతులు వంటి ప్రత్యామ్నాయ కమ్యూనికేషన్ విధానాలను బోధిస్తారు.


© Copyright 2021



# యోగా థెరపిస్ట్

- యోగా థెరపిస్ట్ ఆసనాలు మరియు శ్వాస వ్యాయామాల ద్వారా సార్వత్రిక మానసిక ఆరోగ్యం, శారీరక ఆరోగ్యం మరియు కదలిక సామర్థ్యాలను అభివృద్ధి చేస్తారు.
- మీ పిల్లల బలాలు మరియు అవసరాలకు అనుగుణంగా వ్యాయామాలను మార్చి ఇవ్వవచ్చు. వీల్‌చైర్‌లో ఉన్నా ఆసనాలను చేయించవచ్చు.

- రిజిస్టర్డు యోగా ట్రైనర్ (RYT) సర్టిఫికేషన్
- యోగ థెరపీ లో పీజీ డిప్లొమా

**గమనిక:** యోగా చికిత్స కాదు, కానీ సమస్యను నిర్వహించే ఒక మార్గం. డాక్టర్ సూచించిన మందులు, ఇతర థెరపీతో కలిసి ఉపయోగించాలి.


© Copyright 2021



# ప్రత్యేక విద్యా అవసరాల (SEN) ఉపాధ్యాయుడు

మీ పిల్లలకు ఎలా నేర్చుకోవాలో బోధిస్తారు.

స్పెషల్ ఎడ్యుకేషన్ లో డిప్లొమా / B. Ed. / M. Ed. / PhD

**కింద ఇవ్వబడిన ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు వీరు బోధనను అందిస్తారు:**

- శారీరక వైకల్యం ఉన్న పిల్లలు
- వినికిడి లేదా దృష్టి లోపాలున్న పిల్లలు
- అభ్యాసంలో ఇబ్బందులున్న పిల్లలు
- మాట లేదా భాషలో ఇబ్బందులు ఉన్న పిల్లలు

**విధులు:**

- మీ బిడ్డ నేర్చుకునే స్థాయిని అంచనా వేయడం
- తగిన పాఠ్య ప్రణాళికలు సిద్ధం చేయడం
- బ్రెయిల్ / సంకేత భాష వాడటం
- తరగతి గదిలో సామాజిక నైపుణ్యాలు పెంచి వాటిని ఇతర ప్రదేశాలలో కూడా ఉపయోగించేందుకు ప్రోత్సహించడం

Nayi Disha

అభివృద్ధి మరియు మేధో వైకల్యాలపై సమగ్ర సమాచార వనరు


© Copyright 2021




# విజన్ థెరపిస్ట్

## విజన్ థెరపిస్ట్ శస్త్రచికిత్స కాకుండా, సాధారణ దృష్టి సమస్యలకు సహాయం చేస్తారు

- లేజీ ఐ (సోమరి కన్ను)
- మెల్లకన్ను
- ద్వంద్వ దృష్టి (డబల్ విజన్)

- ఆప్టోమెట్రీ లో బ్యాచిలర్స్
- విజన్ థెరపీలో ఫెలోషిప్

వీరు మొత్తం దృష్టి వ్యవస్థ కోసం వ్యాయామాలు అందించగలరు. ఇది కళ్ళ అద్దాలు , కాంటాక్ట్ లెన్సులు లేదా శస్త్రచికిత్సతో మాత్రమే పరిష్కరించలేని సమస్యలకు ఉపయోగపడుతుంది.

**గమనిక:** ఆప్టోమెట్రిస్టులు కేవలం కంటి కండరాలు మరియు కళ్ళ సమన్వయంపై మాత్రమే పనిచేస్తారు కానీ విజన్ థెరపిస్టులు కళ్ళు మరియు దృష్టి, మెదడు భాగాల మొత్తం పనిని మెరుగుపరిచే వ్యాయామాలు చేయిస్తారు.

Nayi Disha

అభివృద్ధి మరియు మేధో వైకల్యాలపై సమగ్ర సమాచార వనరు


© Copyright 2021

Nayi Disha

inform · connect · empower

నయీ దిశా ఒక స్వచ్ఛంద సంస్థ (NGO). ఇది ఆటిజం, డౌన్ సిండ్రోమ్ మరియు ఇతర అభివృద్ధి సంబంధ సవాళ్ళను ఎదుర్కొంటున్నపిల్లల కుటుంబాలకు సమాచారం, మార్గదర్శనం మరియు నమ్మకాన్ని  అందిస్తుంది.

మీ సందేహాల కోసం మాకు కాల్ చేయండి లేదా రాయండి. అభివృద్ధి లేదా మేధో వైకల్యాలల గురించి మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి మా వెబ్‌సైట్‌ను సందర్శించండి.


**Nayi Disha Resource Centre**

***Email :*** contactus@nayi-disha.org

***Helpline number :* 844 844 8996**

***URL :*** www.nayi-disha.org